పరిశోధనల్లో సృజనాత్మకత అవసరం

పటాన్‌చెరు, జూలై 16: పరిశోధనల్లో సృజనాత్మకత అవసరమని బార్క్ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. మంగళవారం గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం హైదరాబాద్ క్యాంపస్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతిక శాస్త్రం అభివృద్ధికి ప్రాథమిక పరిశోధన, రసాయన, జీవ శాస్త్రాల సమన్వయంలో సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. పరిశోధకులు సృజనాత్మకంగా ఉండాలని, ప్రాజెక్టులను ఇతరుల సహకారంతో చేపట్టాలని, వినూత్నమైన ఆలోచనలకు ప్రత్యక్ష ఉత్పత్తులుగా మార్చి మేధో హక్కులను పొందడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం అతిథిని ఘనంగా సత్కరించారు.

ఆర్థికసాయం అందజేత

బొల్లారం, జూలై 16: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఓ కుటుంబానికి సోనుసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచారు. సిద్దిపేట జిల్లా పల్లంపట్ల గ్రామానికి చెందిన మస్త్యాల రవి(35), అతని భార్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బొల్లారం యువజన నాయకుడు, సోనుసూద్ చారిటీ ముఖ్య సభ్యుడు వి.ప్రవీణ్‌రెడ్డి దవాఖానకు వెళ్లి భార్యాభర్తలిద్దరినీ పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థికసహాయాన్ని అందించారు.

తాగి నడిపితే చుక్కలే..

సిర్గాపూర్, జూలై 16: మద్యం తాగి వాహనం నడిపి ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దని సిర్గాపూర్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన సిర్గాపూర్ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈసందర్భంగా మద్యం తాగి బండి నడిపిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వాహనాలకు సంబంధించి ఎలాంటి డాక్యుమెంట్స్ లేకపోవడంతో వాహనాలను సీజ్ చేశారు. ఏఎస్ఐ రవిందర్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

వన మహోత్సవం

చౌటకూర్, జూలై 16: మండలంలోని చక్రియాల గ్రామంలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఎంపీడీవో ఆనందమేరీ హాజరై గ్రామంలోని శ్రీలక్ష్మీ అనంతపద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో కొబ్బరి మొక్కలు, మామిడి, ఇతర పండ్ల మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సంతోష్‌కుమార్, గ్రామ కార్యదర్శి బసీర్, క్షేత్రస్థాయి సహాయకుడు త్రిలోక్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చిన్నరోళ్లపాటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలి

సదాశివపేట, జూలై 16: డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీ వద్ద పోచమ్మ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్‌రావు కోరారు. మంగళవారం కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్ వీరేశానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల కాలనీ వద్ద వేప చెట్టు కింద గతంలో పోచమ్మ గుడి ఉండేదని, ఈ నెల 15న అర్ధరాత్రి అధికారులు పోచమ్మ గుడిని కూల్చివేశారని ఆరోపించారు. కూల్చివేసిన స్థలంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, సుధాకర్, శివలింగం, నర్సింలు, సాయి, రుద్రప్ప ఉన్నారు.

కారు బోల్తా: ముగ్గురికి గాయాలు

జిన్నారం, జూలై 16: మండలంలోని మంగంపేట సమీపంలో కారు బోల్తాపడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జంగంపేట గ్రామానికి చెందిన గడ్డమీది శ్రీనివాస్ తన భార్య లావణ్య, బంధువు మాధవితో కలిసి మంగంపేట గ్రామానికి వెళ్లి తిరిగి జంగంపేట గ్రామానికి వస్తుండగా పలుగు గుట్ట సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని జిన్నారం పోలీసులు పరిశీలించారు. గాయపడిన వారిని దవాఖానకు తరలించారు.

ఆకట్టుకున్న పీర్ల ఊరేగింపు

ఝరాసంగం, జూలై 16: త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం వేడుకలు ఝరాసంగం మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం మండల కేంద్రంతోపాటు ప్యాలవరం, తుమ్మన్‌పల్లి, నర్సాపూర్, ఎల్గోయి, బర్దిపూర్, కుప్పానగర్ తదితర గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బర్దిపూర్ గ్రామంలో పీర్ల ఊరేగింపు ఆకట్టుకుంది.

మత్తుకు బానిసైతే భవిష్యత్ అంధకారమే

చౌటకూర్, జూలై 16: మత్తుకు బానిసైతే భవిష్యత్ అంధకారం అవుతుందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డీఎస్పీ పుష్పన్‌కుమార్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నరసింహ అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ చదువుకోవల్సిన సమయంలో మత్తుకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగంతో ఉత్పన్నమయ్యే పరిణామాలపై లఘు చిత్రాన్ని ప్రదర్శించి, పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రామునాయక్, జోగిపేట సీఐ అనిల్‌కుమార్, పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.రాఘవేందర్‌రావు, మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్

పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు

మున్సిపల్ చైర్‌పర్సన్ కోలన్ రోజాబాల్‌రెడ్డి

బొల్లారం, జూలై 16: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు బాలాజీనగర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ రోజాబాల్ రెడ్డి ప్రారంభించారు. వార్డులోని మహిళలకు డాక్టర్ రాధిక బృందం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వర్షాకాలం అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఇల్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు దరి చేరవన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

17వ వార్డులో పారిశుధ్య పనులు

మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు 17వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. వార్డులోని రోడ్లు, పరిసరాలను శుభ్రంగా తీర్చిదిద్దారు. చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలిగించారు. పారిశుధ్య పనులకు చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మహిళలకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాధిక

బోరంచ హుండీ ఆదాయం రూ.12 లక్షలు

మనూరు, జూలై 16: మనూరు మండల పరిధిలోని బోరంచ నల్లపోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.12.32 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో విభూతి శివ రుద్రప్ప తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐ చల్లా రాజేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, అధికారులు శివానంద్, భుజంగం, ఏఎస్ఐ తులసీరామ్, తహసీల్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, ఆలయ అర్చకుడు శ్రీకాంత్ స్వామి, సిద్ధుస్వామి, నాగయ్యస్వామి, ప్రవీణ్‌కుమార్ స్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, శేఖర్, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలి

బూచినెల్లిలో గుంటలా మారిన రోడ్డును చూపిస్తున్న సీఐటీయూ నాయకులు

కోహీర్, జూలై 16: బూచినెల్లి పారిశ్రామిక వాడలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం బూచినెల్లి పారిశ్రామిక వాడలో పర్యటిస్తూ దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ దీపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. లేకుంటే కొత్త రోడ్లు వేయాలన్నారు. గుంతల్లో వర్షపు నీరు నిండడంతో వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ దీపాలు కూడా సక్రమంగా వెలగడం లేదన్నారు. వెంటనే కొత్త లైట్లను అమర్చాలని కోరారు. ఆయనవెంట మహీంద్రా పరిశ్రమ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, కార్మికులు ఉన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మాట్లాడుతున్న తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్

సదాశివపేట, జూలై 16: రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉంటనే రైతులకు రుణమాఫీ చేస్తామనడం సరైంది కాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత షరతులు పెట్టడం సిగ్గు చేటన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, రాష్ట్ర కార్యదర్శి వీరేశ్, జిల్లా అధ్యక్షుడు రవి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ రశీద్, పట్టణ అధ్యక్షుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించేందుకు రైతునేస్తం



కోహీర్ రైతు వేదికలో రైతు నేస్తం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

కోహీర్, జూలై 16: అధిక దిగుబడులు సాధించేందుకు ప్రతి మంగళవారం వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంతో మేలు జరుగుతుందని డివిజన్ వ్యవసాయాధికారి భిక్షపతి అన్నారు. మంగళవారం కోహీర్ పట్టణంలోని రైతు వేదికలో చేపట్టిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జహీరాబాద్ మండలంలోని హుగ్గెల్లి రైతు వేదికలో మాత్రమే ప్రతి మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులతో మెళకువలు అందజేస్తున్నారన్నారు. 19వ తేదీన కోహీర్‌తోపాటు మొగుడంపల్లి మండలంలోని గుడుపల్లి, న్యాల్‌కల్ మండలంలోని ముంగి, ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ రైతు వేదికలో రైతు నేస్తం నిర్వహిస్తామని, ఈ ఆవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో నవీన్‌కుమార్, ఏఈవోలు శ్రీనివాస్, మౌనికవర్మ, వేదవతి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

కోహీర్, జూలై 16: నాణ్యమైన ఎరువులు, మందులను మాత్రమే విక్రయించాలని డివిజన్ వ్యవసాయాధికారి భిక్షపతి ఫర్టిలైజర్ డీలర్లను ఆదేశించారు. మంగళవారం కోహీర్, కవేలి, దిగ్వాల్ గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మందులు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట వ్యవసాయాధికారులు ఉన్నారు.

టీబీ నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

టీబీ నివారణ సామాజిక బాధ్యత

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 16: టీబీ నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. 'ఐయాం ఫర్ టీబీ ప్రాజెక్టు'లో భాగంగా టీబీ అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఓ హోటల్‌లో వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పరిశ్రమలో టీబీ నివారణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. టీబీ నివారణ కార్యక్రమాలు చేపడుతున్న ఎన్‌టీఈపీ, టీబీ అలర్ట్ ఇండియా సంస్థలకు సహకరించాలని కోరారు. జిల్లా టీబీ నివారణ అధికారి డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ పరిశ్రమల్లో పనిచేస్తున్న వారందరూ ఒక చోట ఉండి పనిచేయడం ద్వారా టీబీ ఒకరి నుంచి మరొకరికి సోకే ప్రమాదం ఉంటుందన్నారు. టీబీ వచ్చిన వారిని పనిలో నుంచి తీసేయాల్సిన అవసరం లేదని, వారికి తగిన సహకారం అందిస్తే వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. సమావేశంలో ఎన్‌టీఈపీ, టీబీ అలర్ట్ ఇండియా సంస్థల సిబ్బంది పురుషోత్తం, కృష్ణ, శ్రీకాంత్, చెన్నయ్య, శ్రీనివాస్, దేవేందర్, జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి రమేశ్

సంగారెడ్డి కలెక్టరేట్, జూలై 16: విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి రమేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీతేజ జూనియర్ కళాశాల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన జడ్జి ర్యాగింగ్, జువైనైల్ జస్టీస్, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్జి పాఠశాల పరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందించాలి

మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు

కోహీర్, జూలై 16: గత ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే అందజేయాలని మల్చెల్మ మాజీ ఎంపీటీసీ ఇస్మాయిల్, బీఆర్ఎస్ అధ్యక్షుడు మ్యాధరి ఆనందం కోరారు. మంగళవారం మల్చెల్మ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం పెండ్లిళ్లు అయిన లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని సీఎం చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోయినొద్దీన్, నజీరోద్దీన్, రమేశ్, బాబుమియా, సుభాశ్, పెంటప్ప, గోపాల్ ఉన్నారు.

దమ్ముంటే రాజీనామా చేయి!

గుమ్మడిదల, జూలై 16: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరడంపై కార్యకర్తలు భగ్గుమంటున్నారు. గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మెంగని మంగయ్య సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఫొటోతో మూడుసార్లు గెలిచి కోట్లు సంపాదించిన ఎమ్మెల్యే ఇటీవల జరిగిన ఈడీ దాడులతో తన ఆస్తులు రక్షించుకోవడానికి కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. దమ్ముంటే ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని సవాల్ విసిరారు.

బీఆర్ఎస్ శ్రేణులు అధైర్యపడొద్దు

గుమ్మడిదల, జూలై 16: ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో గులాబీ శ్రేణులకు అండగా ఉంటామని రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. గుమ్మడిదల, జిన్నారం మండలంలోని నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అభిమానులు, ప్రజలు అధైర్యపడొద్దని సూచించారు. ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డితోపాటు మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్, సీనియర్ నాయకుడు సద్ది విజయబాస్కర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన నిలవాల్సిన నాయకులు అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో చేరడం సిగ్గుచేటన్నారు. పార్టీ ఫిరాయించే వారు పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారుతున్న వారికి భవిష్యత్‌లో ప్రజలు గుణపాఠం నేర్పుతారన్నారు.

అనుచర ఘనం బీఆర్ఎస్‌లోనే..

జిన్నారం, జూలై 16: ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్ పార్టీ మారినా ప్రభాకర్ అనుచరులు నలుగురు తాజామాజీ ప్రజాప్రతినిధులు, మరో నలుగురు ఆయన వెంట వెళ్లకపోవడంపై సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. త్వరలో జరిగే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా వారు పార్టీని వీడనట్లు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు రామచంద్రాపురంలో బుధవారం నిర్వహించే బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశంలో నేతల అభిప్రాయం మారుతుందని ఓ నాయకుడు చెప్పాడు. పటాన్‌చెరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముగ్గురు ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఉన్నాని, దీంతో పార్టీలో మూడు గ్రూపులు ఏర్పడ్డాయని, ఈ క్రమంలో కాంగ్రెస్‌లో చేరితే స్థానిక సంస్థల ఎన్నికల్లో దెబ్బ అవుతుందని మండల స్థాయి నాయకుడు ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారు.

డబ్బులు ఇవ్వలేదని తండ్రిని చంపిన తనయుడు

మారుతి (ఫైల్)

కంగ్టి, జూలై 16: అడిగితే డబ్బులు ఇవ్వలేదని తండ్రిని తనయుడు గొడ్డలితో నరికి చంపిన ఘటన కంగ్టి మండలం చౌకన్‌పల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మొడ్డె మారుతి(65)ని ఆయన కొడుకు నర్సప్ప (20) గొడ్డలితో నరికి చంపాడు. కొద్ది రోజులుగా మారుతిని నర్సప్ప డబ్బులు ఇవ్వమని అడుగుతున్నాడు. కొడుకు దుబారా ఖర్చు చేస్తాడనే ఉద్దేశంతో తండ్రి డబ్బులు ఇవ్వలేదు. మంగళవారం ఉదయం సైతం మారుతిని నర్సప్ప డబ్బులు అడిగాడు. దీంతో తండ్రి ఇవ్వక పోడంతో కోపోద్రేకుడైన నర్సప్ప గొడ్డలితో నరికి చంపాడు. ఇది గమనించిన కుటుంబీకులు వెంటనే సంగారెడ్డి దవాఖానకు తరలించే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడని తెలిపారు. మారుతి భార్య చంద్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

కోనోకార్పస్ మొక్కలను తొలిగించాలి

సదాశివపేట, జూలై 16: ప్రజల ప్రాణాలు, పర్యావరణాన్ని నాశనం చేసే కోనోకార్పస్ మొక్కలను నిషేధించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అనిల్ కోరారు. మంగళవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉమకు వినతిపత్రం అందజేశారు. డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు బహుమతులు

నారాయణఖేడ్, జూలై 16: డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేసే సదుపాయాన్ని ఆర్టీసీ చేపడుతుందని నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు బస్సు దిగే ముందు టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డిప్ గిఫ్ట్ బాక్స్‌లో వేయాలని, ప్రతి నెలా 16, 30, 31వ తేదీల్లో లక్కీ డిప్ ద్వారా ముగ్గురు ప్రయాణికులను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామన్నారు. ఆర్టీసీ రాయితీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

న్యాల్‌కల్, జూలై 16: బాలలను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం అధికారులు హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జిల్లా టాస్క్‌ఫోర్సు అధికారులు మంగళవారం న్యాల్‌కల్‌లోని దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఫర్‌ఫెక్ట్ మొబైల్ షాపులో 14 ఏండ్ల బాలుడు పని చేస్తుండగా పట్టుకొని షాపు యజమాని రాజురెడ్డిపై హద్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామనాయుడు తెలిపారు. తనిఖీల్లో మహిళా, శిశు సంక్షేమ అధికారి శ్రావణ్‌కుమార్ గౌడ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, మాణయ్య, గులాబ్ సింగ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

అందోల్, జూలై 16: ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం జోగిపేట తహసీల్ కార్యాలయం ఎదుట విశ్రాంతి అంగన్‌వాడీ ఉద్యోగులు, ఆయాలు రిలే దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీలకు నష్టం చేసే జీఓ నంబర్ 10ని రద్దు చేయాలన్నారు. ఐసీడీఎస్ బలోపేతానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE CUM ASST. SESSIONS JUDGE AT SANGAREDDY

I.A. No. 1701/2023
AND
I.A. No. 1700/2023
IN
O.S. No. 206/2023

BETWEEN:
P. Venkateshwara Rao
...Petitioner/Plaintiff
AND
K. Krupa Rao & another
...Respondents/Defendants

NOTICE

To
1) Kunduthi Kruparao,
S/o. Late Kundurthi Yesu,
R/o. H.No. 16-55, ICRISAT Colony,
Uskabavi, Ameenpur Mandal,
Sangareddy Dist., T.S-502032
..Respondent/Defendant No. 1

Whereas the above named Petitioner/Plaintif filed the suit for recovery of money against the respondents/defendants along with two interlocutory applications i.e., an I.A.No. 1700/23 not to alienate the petition schedule property and an IA No. 1701/23 to attach the petition schedule property. Whereas, the above said suit is posted to 26-07-2023 at 10-30 AM for your appearance.If you have any objection or claim regarding the same, you may appear before the Hon'ble Court either in person or through an Advocate failing which the IA & suit will be heard and decided as per law.

//BY ORDER OF THE COURT//

Sd/- G. ANAND KUMAR,
Advocate,
Off: # 15-55/2/121, 1st Floor,
Beeramguda, Ameenpur (M),
Sangareddy (D), Telangana-502032.
Ph: 9440691000, 9440692000.

అంతర్జాతీయ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
స్వతంత్ర న్యాయ వ్యవస్థలో నిర్విరామంగా కృషి చేస్తున్న న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయ సిబ్బందికి
అంతర్జా